# ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

• ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

**నల్లచెరువు:** ప్రజల ఆరోగ్య సంరక్షణకు సీఎం వైఎస్ జగనన్న పెద్దపీట వేశారని, పేదలకు ఇంటి వద్దనే వైద్యం అందించేలా 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం' అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. కె.పూలకుంట సచివాలయ పరిధిలో మంగళవారం వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సిద్దారెడ్డి స్వయంగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వలంటీర్లు గుర్తించిన వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేసి చికిత్సను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబరు నెలలో మొదటి విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించగలిగామన్నారు. రెండో విడతగా వైద్య శిబిరాలు ఏర్పాటు నిర్వహిస్తున్నారని, జగనన్న కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, డీఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, టింపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ అక్బర్, నాయకులు నాసు నరసింహులు, రఫి, గోవిందురెడ్డి, నాగభూషణ్ యాదవ్, సానే హరినాథ్‌రెడ్డి, టైలర్ రామాంజనేయులు, సిద్దా ఆదెప్ప, మల్లిరెడ్డి, దామోదర్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

**అమడగూరు:** చీకిరేవులపల్లిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 70 మందికి ప్రధానమంత్రి బీమా యోజన కార్డులు, ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మునెప్ప, తహసీల్దార్ వెంకటరెడ్డి, వైద్యాధికారులు మోనా, అపర్ణ, సర్పంచ్ సురేంద్రరెడ్డి, కార్యదర్శి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఓడీచెరువు:** జగనన్న ఆరోగ్యసురక్ష -2 కార్యక్రమంలో భాగంగా తంగేడుకుంట సచివాలయంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 180 మందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు, 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో సిద్దారెడ్డి, సర్పంచు అబీదాబాను, డాక్టర్ కమల్, ఈఓఆర్డీ రాజశేఖర్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ముదిగుబ్బ:** ఏబీపల్లి తండాలో గుండె వైద్య నిపుణులు, సర్జరీ నిపుణులు హాజరై రోగులకు చికిత్సలు అందించారు. ఎంపీడీఓ కవిరాజు, డాక్టర్లు రాజేంద్ర, శ్వేత, నాగేంద్రనాయక్, విజయ్‌బాబు, సర్పంచ్ కుల్లాయప్ప నాయక్, ఎంపీటీసీ తిరుపాలమ్మ, నాయకులు సేవేనాయక్ పాల్గొన్నారు.

**ధర్మవరం రూరల్:** కుణుతూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర జేపీసీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రత్న కుమారి, డాక్టర్ శివ శంకర్ బాబు హాజరయ్యారు. 285 మందికి వైద్య పరీక్షలు అందించారు. 31 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మన్, జిల్లా క్షయ నివారణ అధికారి తిప్పయ్య, మెడికల్ ఆఫీసర్ దిలీప్‌కుమార్, స్పెషలిస్టు డాక్టర్ నివేదిత, వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ కళావతి పాల్గొన్నారు.

**రామగిరి:** గంతిమర్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ శివశంకర్ బాబు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో హెల్త్‌క్యాంప్‌ను ఏర్పాటు చేసి, రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు ఎంపీడీఓ ఫజిల్‌బాషా, వైద్యులు ఆది శేషయ్య, త్రిలోకనాథ్, ఈఓఆర్డీ రాధాకృష్ణ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి


ముదిగుబ్బ మండలం ఏబీపల్లి తండాలో కంటి అద్దాలు అందజేస్తున్న దృశ్యం


చీకిరేవులపల్లిలో కంటి అద్దాల పంపిణీ


కుణుతూరులో వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారులు


గంతిమర్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

## క్లుప్తంగా

### ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ గోపాల్‌నాయక్

**ఎన్‌పీకుంట:** ఎస్టీయూ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ గోపాల్‌నాయక్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎస్టీయూ వజ్రోత్సవ పోస్టర్లను రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 12, 13వ తేదీల్లో కర్నూలులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వజ్రోత్సవాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

**తనకల్లు:** ఎస్టీయూ రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణి ఆవిష్కరించారు. ఎస్టీయూ మండల కన్వీనర్ శ్రీనివాసులు, లక్ష్మీప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### నేడు పింఛన్ల పంపిణీ

**తలుపుల:** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 9 గంటలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ శ్రీలత, కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీడీఓ కిరణ్ మోహన్‌రావు తెలిపారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు రూ.3వేలు చొప్పున పింఛన్లు అందజేస్తారన్నారు.

### రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం


ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న సర్పంచ్

**నల్లమాడ:** దొన్నికోట గ్రామంలో 1,182 మందికి నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను మంగళవారం సర్పంచ్ రాగినేని సరస్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 106 మందికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.25లక్షల వరకు వైద్య సేవలు పొందేలా సీఎం జగనన్న చర్యలు తీసుకున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు నాగరాజునాయుడు, కమలాకర్‌నాయుడు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, ఎన్.గోపాల్ నాయుడు, ఆదెప్ప పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి


విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

**బత్తలపల్లి:** జీవితాలను అంధకారం చేసే మత్తు, డ్రగ్స్ పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. స్థానిక మహాత్మా జ్యోతిభాపూలే బాలుర గురుకుల పాఠశాల, సంజీవపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం సదస్సు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలను వివరించారు. విద్యార్థి దశ కీలకమైనదన్నారు. ఎంచుకునే మార్గం మంచిదైతే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయన్నారు. అంతకు ముందు కొత్త సంవత్సర వేడుకలను విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి నిర్వహించారు. ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం, మాధవి, ఉపాధ్యాయుల బృందం, ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా


అప్పరాచెరువులో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు

**బత్తలపల్లి:** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా అప్పరాచెరువు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం జగనన్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. అదే విధంగా మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో పోటీలను నిర్వహించారు. నాయకులు ఈశ్వరయ్య, సత్యనారాయణరెడ్డి, హరినాథ్, రామచంద్ర పాల్గొన్నారు.

## ఎంసీహెచ్ ఆసుపత్రి పనుల పరిశీలన


ఎంసీహెచ్ ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం అర్బన్:** ధర్మవరం పట్టణంలో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ ఆసుపత్రిని మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతి గదిని తనిఖీ చేశారు. రూ.12.60 కోట్లతో నిర్మిస్తున్న ఈ 50 పడకల మాతాశిశు ఆసుపత్రిలో ప్రతి సదుపాయం ఉండేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. నాణ్యతలో రాజీ పడవద్దని సంబంధిత కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్‌దే


వార్డులో అభివృద్ధి పనుల వివరాల బోర్డు విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

**ధర్మవరం:** అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 37వ వార్డులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదకుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో నవరత్నాలు పథకాలను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్‌ను విడుదల చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు చింతా ఎల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు చాంద్‌బాషా, బాలంగోపాల్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న పేదల సొంతింటి కల


కనగానపల్లి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

**కనగానపల్లి:** జగనన్న కాలనీల ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతోందని వైఎస్సార్‌సీపీ నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం ద్వారా రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కృషి చేస్తున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తే ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, యూత్ కన్వీనర్ అశోక్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ అంకే రామకృష్ణ, గోపాల్, హౌసింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం

• కదిరి నియోజకవర్గం నూతన సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ అహ్మద్


సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మక్బూల్ అహ్మద్(ఫైల్)

**కదిరి:** వచ్చే ఎన్నికల్లో కదిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించడం ఖాయమని ఆ పార్టీ నూతన సమన్వయకర్తగా నియమితులైన బి.ఎస్.మక్బూల్ అహ్మద్ మంగళవారం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలందరి సహకారంతో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. తనను కదిరి సమన్వయ కర్తగా ప్రకటించడం పట్ల ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**పార్టీ ఆవిర్భావం నుంచి శ్రమించిన బి.ఎస్.మక్బూల్ అహ్మద్**

కదిరి పట్టణానికి చెందిన బి.ఎస్.మక్బూల్ అహ్మద్ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి పని చేస్తున్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో అత్తార్ చాంద్‌బాషా విజయానికి శ్రమించారు. వైఎస్సార్ కుటుంబం అంటే బి.ఎస్.మక్బూల్ అహ్మద్‌కు ఎనలేని ప్రేమ. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 1972 జూలై 20న జన్మించిన మక్బూల్ బీటెక్ పూర్తి చేశారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కదిరి, బెంగళూరు, గోవా తదితర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. హజ్‌యాత్రకు సంబంధించి దేశ వ్యాప్తంగా ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్నారు. బెంగళూరుతోపాటు పలు నగరాలు, దుబాయ్‌లో హోటల్స్ ఉన్నాయి.

**అంబరాన్నంటిన సంబరాలు:**

వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయ కర్తగా బి.ఎస్.మక్బూల్ అహ్మద్ పేరు ప్రకటించగానే కదిరి పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకొని హ్యాట్రిక్ కొడతామని పేర్కొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**తనకల్లు:** మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమడగూరు మండలం కంచర్లవాండ్లపల్లికి చెందిన ఆదినారాయణ, ఆటో డ్రైవర్ శ్రీరాములు గాయపడ్డారు. తనకల్లు నుంచి ఆటోలో కొక్కంటి క్రాస్‌కు వెళ్తుండగా కొక్కంటిక్రాస్‌లో జాతీయ రహదారిపై వెనుక నుంచి మదనపల్లి వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఢీ కొంది. ప్రమాదంలో ఆదినారాయణ రెండు కాళ్లకు, డ్రైవర్ శ్రీరాములు కాలికి చేతికి, మరో వ్యక్తి మహబూబ్‌బాషా తలకు బలమైన గాయాలయ్యాయి. వందేమాతరం టీం సభ్యులు తమ అంబులెన్స్‌లో క్షతగాత్రులను 30 పడకల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## పండుగలా పింఛన్ల పంపిణీ


కునుకుంట్లలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

**తాడిమర్రి:** మండలంలోని గ్రామాల్లో మంగళవారం సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పండుగ వాతావరణంలో వైఎస్సార్ పింఛన్ల కానుక పంపిణీ చేశారు. కునుకుంట్ల గ్రామంలోని గ్రామ సచివాలయంలో మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సల్లాపురం బాలరమణారెడ్డి, వడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలో 14 గ్రామ పంచాయతీల్లో 31 గ్రామాలు ఉండగా 10 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. మండలంలో ఇప్పటి వరకు 6,047 పింఛన్లు ఉండగా ప్రతి నెల రూ.1,79.66 000 నగదు పంపిణీ చేస్తున్నారు. వీటికి తోడు నూతనంగా 108 పింఛన్లు మంజూరు కాగా రూ.3.24 లక్షలు మంజూరు అయ్యింది. దీంతో మొత్తం 6,155 మంది పింఛన్ దారులకు రూ.1,82,90,000 పంపిణీ చేయాల్సి ఉంది. మంగళవారం కునుకుంట్ల, పిన్నదరి, దాడితోట, చిల్లవారిపల్లి, ఎం.అగ్రహారం, పెద్దకోట్ల తదితర 10 గ్రామ సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇదివరకు ఉన్న రూ.2,750 ఉన్న పింఛను రూ.3000 చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### ఆర్థిక సాయం అందేత


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కదిరిఅర్బన్:** మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న మౌజన్ క్వార్టర్స్‌కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహానికి మంగళవారం వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల వెంకటరమణ రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. కేఎస్ బాహుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఈవీఎంలపై అవగాహన**

**నల్లమాడ:** నల్లమాడ, చౌటకుంటపల్లి, కురుమాల, మసకవంకపల్లి గ్రామాల్లో తహసీల్దార్ దేవేంద్రనాయక్ మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం)పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈవీఎంల పనితీరు, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ వాసుదేవరెడ్డి, బీఎల్‌ఓలు అనిల్, బాబు, సురేష్, ప్రజ్ఞ, తేజశ్విని, వీఆర్ఏ జిలాన్ పాల్గొన్నారు.

**లాండ్రీ దుకాణానికి నిప్పు**

**తనకల్లు:** చీకటిమానిపల్లిలో జాతీయ రోడ్డు పక్కన వెంకటరమణ అనే వ్యక్తి నిర్వహిస్తున్న లాండ్రీ దుకాణానికి మంగళవారం తెల్లవారుజామున దుండగులు నిప్పు పెట్టారు. దీంతో దుకాణం మొత్తం కాలి బూడిదైంది. రూ. 50 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నరసింహులు తెలిపారు.

### సంక్షిప్త సమాచారం

**నేడు గ్రామసభ**

**తలుపుల:** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు సర్పంచ్ శ్రీలత, ఈఓపీఆర్డీ శకుంతల తెలిపారు.

**అయోధ్యరాముని అక్షింతల పంపిణీ**

**ధర్మవరం రూరల్:** ధర్మపురిలో మంగళవారం హిందూ రక్షణ సమితి సభ్యులు శ్రీ అయోధ్య శ్రీరాముని అక్షింతలను వితరణ చేశారు. అన్నం అరవింద్, భోగేశ్వరరాజు, సీతారామ రాజు, సత్యనారాయణ రాజు, మల్లికార్జున రాజు పాల్గొన్నారు.

**యూటీఎఫ్ క్యాలెండర్లు విడుదల**

**తాడిమర్రి:** స్థానిక విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 2024 క్యాలెండర్లు, డైరీలను యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు రవికుమార్, అధ్యక్షులు కప్పల నారాయణస్వామి విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డీఎస్ విక్టర్ పాల్గొన్నారు. జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అరుణకు పదో తరగతి ఇంగ్లిష్ మీడియం, తెలుగు మీడియం మోడల్ పేపర్లను అందించారు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**కదిరి అర్బన్:** వీరేపల్లిపేటకు చెందిన వెంకటరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి గ్రామానికి వెళ్లి వెంకటరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### నేడు రేగాటిపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

**ధర్మవరం రూరల్:** రేగాటిపల్లి పంచాయతీ సీతారాంపల్లి, ముచ్చురామి గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

### 'విశ్వాసఘాతకుడు వరదాపురం సూరి'

**ధర్మవరం రూరల్:** ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి ఎన్నికల తర్వాత నెల రోజులు గడవకముందే టీడీపీ నుంచి వెళ్లిపోయారని, ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నాడని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుకుంట్ల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ మద్దిలేటి, ఫణికుమార్ మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సూరి పూటకో అబద్ధం మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వరదాపురం సూరి గతంలో రౌడీ షీటర్‌గా ఉండేవారని, దివంగత పరిటాల రవీంద్ర ఆయనకు రాజకీయ భిక్ష పెట్టారన్నారు. మోటార్లను చోరీ చేసిన చరిత్ర వరదాపురం సూరిది అని ఆరోపించారు. గతంలో స్టీఫెన్ రవీంద్ర వరదాపురం సూరిని కొట్టిన విషయాన్ని ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు.

### అవ్వాతాతలకు జగనన్న అండ


కదిరిలో లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరిటౌన్:** అవ్వాతాతలకు సీఎం జగనన్న అండగా నిలిచారని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. నూతనంగా మంజూరైన పింఛన్లకు సంబంధించి మంగళవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.3వేల పింఛన్ మొత్తం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవ్వా తాతలకు ఇచ్చిన మాట ప్రకారం జగనన్న రూ.3వేలకు పింఛన్ పెంచారన్నారు. ప్రతి నెలా 1వ తేదీన సూర్యోదయం కాకముందే వలంటీర్లు అవ్వా తాతలకు ఇంటివద్దకే పింఛన్ అందజేస్తున్నారన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం


రూ.50వేలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి సుప్రియ

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామంలో సల్లాపురం అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ మంగళవారం రూ.50వేలు విరాళంగా అందజేశారు.

**మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..**

**తాడిమర్రి:** మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త చిగుళ్లరేవు నారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.దీంతో మృతుని భార్య ఓబుళమ్మ, కుమారుడు, కుమార్తెకు ఎమ్మెల్యే సతీమణి సుప్రియ రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తలారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు వైఎస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభం

**ఎన్‌పీకుంట:** వెలిచలమల గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ సెంటర్ (భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం) భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు హాజరు కావాలన్నారు.

### పథకాలను వినియోగించుకోండి

**బత్తలపల్లి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ సాయిమనోహర్ సూచించారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న వికసిత్ సంకల్పయాత్ర గ్రామసభలు మండలంలో మంగళవారం ముగిశాయి. మాల్యవంతంలో సర్పంచు దేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పీఎం కిసాన్, ఆహార భద్రత, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పీఎంజేవై, ఐఏవై, ఐకేపీ, జల్‌జీవన్ మిషన్ తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. ఈఓఆర్డీ దివాకర్, ఎంఈఓ సుధాకర్‌నాయక్, వైద్యాధికారి గంగిరెడ్డి, సీహెచ్ఓ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, ఏపీఎం సుదర్శన్‌రాజు పాల్గొన్నారు.

**ధర్మవరం అర్బన్:** పట్టణంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముగిసిందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కదిరిగేటు సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కొత్త సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఓబులేసు, జింకా చంద్రశేఖర్, కౌన్సిలర్ కేతా లోకేష్, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డీఈలు ప్రకాష్, వీరేష్, మేనేజర్ ఆనంద్‌కుమార్, టీపీఓ సాయిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ గౌతమి, టీపీఆర్ఓ సుబ్బరాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**తాడిమర్రి:** పిన్నదరి లో ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. వైద్యాధికారి గోవర్ధన్ నాయుడు, ఎంఈఓ కృష్ణ మోహన్, ఏఓ రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ లక్ష్మి, ఏపీఓ సంజీవరెడ్డి, ఏపీఎం సాంబశివుడు, సీహెచ్ఓ హేమలత, పీహెచ్ఎన్ లక్ష్మి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

**తనకల్లు:** ప్రణాళికాబద్ధంగా తనకల్లు మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేస్తామని సర్పంచ్ డీ.సరస్వతీ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. పంచాయతీ పరిధిలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితరమౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యదర్శి కృష్ణమూర్తిరెడ్డి పాల్గొన్నారు.